
# మారే కాలంలో మారని కథ



ఆ రోజు ఎల్లమ్మ జాతర. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి తండోప తండాలుగా వచ్చిన జనం మొక్కులు చెల్లించుకుని ఇళ్ళకు ముఖం పట్టారు. బస్సులు దొరక్క దూర ప్రాంతం నుండి వచ్చిన మనుష్యులు అక్కడా ఇక్కడా తలదాచుకున్నారు.

రాత్రి పది గంటలకు ఊరంతా సద్దు మణిగింది. మెయిన్ రోడ్డు మీద మందంగా వెలుగుతున్న లైట్లు తప్పించి మరెక్కడా వెలుతురు కనబడ్డం లేదు. వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి.

సాయంత్రం చేరవలసిన పాసింజరు ఒడి రాత్రి పది గంటలకు వచ్చింది. జాతర చూసుకుని మామయ్య ఇంటికి వెళ్ళి వద్దామనుకున్న కొండమ్మ పాసింజరు ఆగగానే దిగింది — తొమ్మిదేళ్ళ తమ్ముడు సింహాచలాన్ని వెంటబెట్టుకుని.

ఆకాశం మేఘావృతమైంది. గోలు కొట్టాలని బంతిని తరుముకుంటూ వెళ్ళిన ఆటగానిలా మేఘాలను తరుముకుంటూ వస్తోంది పడమటిగాలి. ఆ గాలికి తట్టుకోలేక పట్నంలోని దీపాలన్నీ సమాధిలో నిమగ్నుడైన మహర్షిలా కళ్ళు మూసుకున్నాయి.

స్టేషన్లో దిగిన కొండమ్మ చేటంత కళ్ళు చేసుకుని ప్లాటుఫారం అంతా కలియజూసింది. అటు ఇటు నాలుగుసార్లు తిరిగింది. మావ వచ్చిన అలికిడి లేదు.


వచ్చెళ్ళిపోనాడేమో! మాయదారి రైలింతాలి

## వాల్మీకి రామాయణం

వాల్మీకి రామాయణం శ్లోకం తాత్పర్యంతో బాలకాండ రూ. 25, అయోధ్యాకాండ పూర్వ భాగం రూ. 30. చౌక ప్రతి రూ. 20. శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, మా ప్రచురణల పట్టిక, రామాయణం పూర్తి సెట్టు చందా వివరాలూ ఉన్న ఉచిత పుస్తకానికి 20 పై. పోస్టేజి పంపండి. శ్రీ జయలక్ష్మీ పబ్లికేషన్స్, కేశవనగర్, శ్రీనగర్ కాలనీ, పి.ఓ. హైదరాబాదు—500873.

## వధువు కావలెను

సొంత వ్యాపారం చేసుకుంటున్న ఆంధ్ర, వెలనాడు, వైదీకి బ్రాహ్మణ (హరితస గోత్రం) వరునికి, అదే శాఖకు చెంది సాంప్రదాయకమైన కుటుంబం నుంచి అందమైన 25—30 సంవత్సరాల లోపు గ్రాడ్యుయేట్ వధువు కావలెను. వివరాలతో పాటు జాతక చక్రం పంపవలెను. బాక్సు నెం. 180, కేరాఫ్ ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక, దోమల్‌గూడ, హైదరాబాద్ — 500029.



బ్రాంచి: 5/15 లైను, బ్రాడీపేట, గుంటూరు-2





వ్యంగా వత్తాదని అడుమాత్రం కలగన్నాడేటి? ఇల్లిడ్సి స్టేషన్ కొచ్చానో లేదో గబాల్నొచ్చేసింది రైలు. పరిగెత్తి పరిగెత్తి రైలు మద్దెలో ఆగిపోనాది గందా! — ఆ డిల్లెక్కడా? మావ రాసిన ఉత్తరం నూసి సీటీ రాసిచ్చినాడు మేట్మారుగారి బ్బాయి— సీటీ ఏరికైనా సూపించు, యిల్లు సూపిత్తారని— ఇప్పుడు నా నేటి సెయ్యాలా? కొంగున కట్టిన సీటీ ఎక్కడ పోనాదీ?— కొండమ్మ గుండెలు కొట్టుకో సాగాయి.

"ఓ లప్పా! ఆకలే … కాల్లు పీకుతున్నాయే … యాడికెల్లా లప్పా? నాను నల్లనే?"

కొండమ్మ కొంగు పట్టుకున్న సింహాచలం రాగాలు తీశాడు.

"గుంటయదవుంద్రా. సీటీ దొరక్క నాను సత్తాంటే మద్దిన నీ యేడు పేటీ?! ఇదేటి రెడ్డి పాలె మనుకున్నావురా? పట్నంరా, పట్నం. నడవలేనంటే ఎలాగొద్దీ?"

కొండమ్మ కేకలకు నోరుమూసుకున్నాడు సింహాచలం.

మావకి ఉత్తరం అందిందో నేదో—టేసన్‌కి వచ్చేడో నేదో … ఎందుకు రాడు? నన్ను సూడాలని ఆడి కుండదేటి? మరి ఉత్తరం అందనే దేటో?

కొండమ్మ ధైర్యం తెచ్చుకుని తమ్ముడ్ని వెంట బెట్టుకుని వూర్లోకి బయలుదేరింది.

చుట్టూ చీకటి. పిట్ట మనిషి కనబడలేదు.

ఈ రేతిరి ఎక్కడుండాల? ఆ యదవెవడో మనుసుల్ని మింగేసినట్టు మాత్తాంటే టేసన్లో ఉండ బుద్ధి పుట్టనేదు. రైలుబండిలో సత్తాంటే సావుకారన్న సెప్పాడు— వూల్లో సత్రం ఉంది, మావ రాకపోతే సత్రాని కెలిపోమని— సత్రం పెద రోడ్డులో ఉంది గావాల్న.

తమ్ముడి చెయ్యి పుచ్చుకుని గబగబా నడక సాగించింది కొండమ్మ.

గాలి ఏసురు తగ్గలేదు. వీధిలైట్లు వెలగలేదు. ఉరుములు, మెరుపులు, మెరుపుల వెలుతుల్లో కనబడ్డాయి వూర్లోని పెద్ద పెద్ద మేడలు.

ఆయ్ బాబోయ్. ఏటివి, యిల్లే! పెద్ద పెద్ద సాగోడల్లా ఉన్నాయ్! … నేఁ టేరుగా రబ్బాయి ఉత్తరం సరిగా రాశాడో నేదో— మావకు అందనే దేటో. అందితే టేసను కెందుకు రాడు? వచ్చేడేమో! యెదవ రైలు మద్దెలో అయిదు గంట లాగి పోనా దెందుకో? … ఔరి యెదవా, నువ్వెందుకొచ్చావురా నన్ను పంపడానికి! తిన్నగా వస్తా, నన్ను పంపక!

కునికిపాట్లు పడుతూ క్రింద కూలబడిపోతున్న తమ్ముడ్ని పైకి లేవదీసి నడక సాగించింది కొండమ్మ.

గాలి జోరు తగ్గింది. చల్లగా వీస్తున్న గాలితో చిన్న జల్లు బయల్దేరింది.

వానొకటి కొట్టుకుంటాది గావాల్న! — తల పైకెత్తి చూసింది కొండమ్మ. ఇద్దరూ నడకవేగం పెంచారు. నాలు గడుగులు ముందుకుపోయారో లేదో టక్ టక్ మన్న శబ్దం కొండమ్మ చెవిని పడింది.

ఎవడో ఎంటబడుతున్నాడు గావాల్న! ఔలమ్మ నానేటి సేసేది? ఆ టేసన్లో ఉండిపోనాను గాదేటి? ఈ సీకట్లో నా నెందుకు బయల్దేరాను?

"వురే తమ్ముడూ! రారా, దగ్గిరకు రారా సే, గుండెలు కొట్టుకుంటున్నాయి" పవిటచెర్గు కుని తమ్ముడ్ని దగ్గరగా తీసుకుంది.

పట్నంలో రవుడీ నెదవ లుంటారట! ఆడది కనిపిస్తే ఎంటబడతారట! నాయనమ్మ సెబుతుండేది. టేసనుకు మావ వత్తే యీ కట్టం ఉండక పోను. రెడ్డిపాలెం వత్తే ఒక్క చనం నన్ను వదల్డు. పువ్వులొట్టుకొతాడు. సినేమా సూపిత్తాడు. నాను పక్కన కూకుంటే తేన కార్చేత్తాడు! — దాన్నొదల కుండా తిరుగుతావ్, పెళ్ళెందుకు సేసుకోవురా— అని నాయనమ్మంటే వుద్యోగం అవనీ అంటాడు. వుద్యోగం దొరికిపోతా దన్నాడు. మరి దొరికిపోనా దేటో?

వర్షం తగ్గుముఖం పట్టింది. కొండమ్మా సింహాచలం స్టేషన్ రోడ్డు విడిచి మెయిన్ రోడ్డు పట్టారు.

• • •

జాతర రద్దీని క్రమబద్ధం చేయడానికి, గుంపు గుంపులుగా గుడిలోకి తోసుకు వచ్చే జనంలోకి జొరబడి అవాంఛనీయమైన సంఘటనలకు పాల్పడే దుండగులను అదుపులోకి తీసుకోవటానికి, పట్నం శివార్ల ఉన్న పాడుబడ్డ భవనంలో అవుట్ పోస్టు పోలీస్ స్టేషన్ ఒకటి పెట్టారు. ఆ భవనంలోని మధ్య గదిలో ఉన్న పెద్ద సైజు టేబిల్ మీద వెలుగుతున్న హరికేన్ లాంతరు ఉంది. టేబుల్‌కు ఒక ప్రక్కనున్న కుర్చీలో హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి కూర్చున్నాడు. మరో ప్రక్కనున్న బెంచీమీద అప్పలస్వామి, ఏడుకొండలు కూర్చున్నారు. అప్పలస్వామి చాలాకాలం నుండి కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. ఏడుకొండలు టెంపరరీ కానిస్టేబిల్‌గా పనిలో చేరి పది రోజులు కాలేదు.

పల్లగా పెరిగిన బొద్దు మీసాలతో వెంకటస్వామి ఒక పులిలా కనిపిస్తాడు. ఆ స్టేషన్‌కు ఇన్‌చార్జి అతనే. ఎంత లావుగా కనిపిస్తాడో అంత గట్టిగా మాట్లాడతాడు.

"వురే అప్పలసాయ్! ఆ ముండ పేదురారా— అదేరా సారాకొట్టు సత్తిబాబు. అబ్బ! దానిరంగుండే కాప బంగారంరా! ఆ చేతులు, అబ్బ, ఎంత మన్నితం అనుకున్నావ్? … నువ్వు మాడ్నేదు కానీ, నేను సెప్పుతేనురా — ఆ యిది, ఆ అది. సామిమ్మాలి టౌజి సత్తిబాబా అంటే, సారాగ్లా పందిత్తాది. సొన్నే సారా అంటె నాకు ప్రాణం కదాని, కన్నుకొట్టి గ్లాసా సెయ్యితోను, దాని సెయ్యి మరోసెత్తోను ఒట్టుకున్నాను. ఒట్టుకున్నానో నేదో సెడాబుడ్డి గన్‌లా అయ్యమంటూ పైకి లేసింది— ఇదో పోలీస్ మావా! ఎన్నిగ్లాసులు సారా పొయ్యమన్నా పోత్తాను— అవీ, నా సెయ్యి ఇసిరి కొట్టింది. ఆమ్లెట్ అని నల్లకున్నాను, సేతిలో సారా గ్లాసుంది గదా అని. దానికి నా దెబ్బ తెలిదేటో! పోలీసెంకట సాయ్ ఒట్టొట్టి ఎంకటసాయ్ అనుకుందేటో!. తలుచుకుంటే ఏటైనా సేసేత్తాడు ఈ హెడ్ కాదంటావ్ నేటి?"

పళ్ళన్నీ కనబడేటట్టు పెద్దగా నోరు తెరచి గట్టిగా నవ్వాడు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి.

"అదేనింటి హెడ్ బాబూ! మీరేటీ, మీ పేరేటీ, మీలాటోళ్ళనే అది కాదంటే మరి మాలాటోళ్ళ మాటేటి? దాన్నే మావు మాడండి హెడ్‌సాబూ!" అన్నాడు అప్పలస్వామి.

మనిషి సన్నంగా ఉన్నట్టే అతని గొంతు సీలగా ఉంటుంది.

"సూత్తావు, సూత్తాను — దాని యవ్వారం ఒకసారి సూత్తాను. నేనూ అదే అన్నాను. ఏటే సత్తెబామావె, ఏటనుకున్నా! నిన్నిలా ఆపలంగా అరెస్టు చేసేసి, మేజిస్ట్రేటులో చెప్పి పది రోజుల జైలు శిక్ష ఏయించేగలన్నా. ఆ మాట అన్నానో లేదో అది గజగజనాడిపోయింది. ఏదో ఆడది, సిలకనాగుందివి పూరుకుంటుంటే నెత్తినెక్కేస్తుంది— కాదంటావేటి?"

"కాదని నే నెందు కంటాను. దానిపొంగులు పొగరు సూరే నొక్కేయా అంటాను."

'దొరికితే నొక్కేయడమా, నల్లకుంటావా?!... అది సరే, ఏడుకొండలూ! నువ్వేటలా సున్నతిప్ప పిసాలా కూకున్నావ్? ఉలకవు, పలకవు. డోసెక్కువైపోనాదా? తక్కువైపోనాదా? మరో గ్లాసు కొడ్తావేటి?'

ఏడుకొండలు వైపు తిరిగాడు వెంకటస్వామి.

'నేను తాగి రాలేదు హెడ్‌గారూ! నేనసలు తాగను' చెప్పాడు ఏడుకొండలు.

వదువెక్కువ లేకపోయినా ఏడుకొండలు సంస్కారంగల వ్యక్తి. వాకులాంటి యువకుడు.

'ఏటేటీ! నువ్వు మడికట్టుకున్న మనిసివన్న మాట! అది సర్లేగాని, ఇయ్యాల జాతర. జాతర రోజు పట్టింపు లుండవు. ఈరోజు అంతా తాగాలి, మజా సెయ్యాలి—కాదంటావేటి అప్పలసాయ్!?"

'ట్టిగా నవ్వాడు వెంకటస్వామి.

'నా నెందుకు కాదంటాను?!'

'అదిగద్గాలా సెప్పు....అవును కాని ఆడెక్కడ నచ్చిపోనాడ్రా—కుంచయ్య. పది గంటలకు పోనాడు ఇంకా రానేదు. పురే అప్పల సాయ్—రెండు కోళ్ళు కడుపులోకి పోనాయ్! రెండు గ్లాసుల నాటుసారా గొంతులో పడింది. మరి మూడోది. ఆదేరా, సిలక, సిలక ఈ రాత్రికుంటే ఎంత మజాగుంటాది!'


పెదాలు తడుపుకున్నాడు హెడ్ కానిస్టేబుల్.

'ఏ సిలకా? సత్తెబామా గురూ!'

'పురే నోర్మూయ్‌రా. సత్తెబామ నొట్టుకొత్తే నిన్ను, నన్నేకాదు! ఈ బ్రహ్మప్రపంచకాన్నే పైకెత్తేత్తాది. అది కాదురా నేను సెప్పింది—టేసన్లోనో, సత్రంలోనో ఒక ఆడకూతురు దొరక్కపోదని సెప్పి ఆ ఎదవ కుంచిగాడ్ని పంపి రెండు గంటలైపోనాది, పత్తానేదు. ఎదవన్న రెదవ, ఎక్కడ సచ్చాడో. మనసదోలా ఉందిరా. ఇంటాడది పూరెల్లి సానారోజులైపోనాది. కాల్లాడ్డంనేదు, సేతులాడ్డం నేదు. ఏదో ఒక సిలకని సూత్తేగాని మనిసిని కాలేనురా!....నువ్వొక్క రవుండు కొట్టేసి ఆ కుంచిగాడు ఎక్కడ సచ్చాడో సూసిరా! ఎక్కడో కుంచలా కూకుండిపోయుంటాడు ఎదవ...అదిసరే, అలా ఎలిపోతున్నావేటీ—ఈరోజు మార్కెట్ బాపతు కలక్షనివ్వకుండా! ఎంతొచ్చిందేటి?"

'రెండొందలు' నిలబడి చెప్పాడు అప్పలస్వామి.

'రెండొందలే—ఏట్రా దేసంలో పాపబీతి తగ్గిపోనాదేటి? పాత రోజులు నీకు తెలవదనుకుంటాను. ఏడుకొండలూ! నీకు తెల్సా? నోరినా తెలివిమండా. నువ్వు సేరి పదిరోజులు కూడా కానేదుకదూ!....



అప్పుడు నాను కూడా నీలాగే కానిస్టేబుల్‌గా సేరినాను. నువ్వు సూడ్నేదుగాని అప్పుడు నానెలా గున్నాననుకున్నావ్? నన్ను చూసి గడగడనాడి పోయి, తుర్రుమని పారిపోయేవారు యదవలు. కాని ఇప్పుడో—ముసలున్న ముసలి కూడా నేవడం నేదు.'

'మా అత్త కూడా అంతే నంటావా హెడ్ బాబూ?' నవ్వాడు అప్పలస్వామి

'యెదవ రాసికెల్! యింటి యిసయాలు టేసన్లో మాటాడొద్దని ఎన్నిసార్లు చెప్పాను? అదంతా డొమెటిక్ యవారం. అయినా మా ఇంటి ఆడది నన్నుసూసి కూకుంటదా, నిలబడ్తదా అన్న యిసయం కాదు మనక్కావల్సింది. మన మామూళ్ల కలెక్సన్ యిసయం. రెండువందలే కలక్సనయితే అందరికి నా నెలా పంచేదొరే! ఆ పెద్దపులిగోడికి ఎక్కడ లేంది సాలదు. నా నొక ఒంద్యైనా జేబులో ఉంచుకోకపోతే రేపు తెల్లారి వచ్చిన యింటాడది నల్లకోదు...అది సర్లే, యీ యవ్వారం నానెలాగో సూసుకుంటాను గాని నువ్వెల్లి ఆ కుంచిగాడి సంగతి సూడు. ఆడు కనబడకపోతే సత్రంలోనో టేసన్‌కాడో ఏ ముండ దొరికితే దాన్నొట్టుకురా. ఆ—సూడూ, ఆ యెదవ అవుటపుస్ నేదా అక్కడ కొట్టా. ఇదిగో అక్కడో దీపపు బుడ్డీ తగలెయ్యండ్రా మరీ సీకటిగున్నాది, దెయ్యాల కొంపనాగ.'

వెంకటస్వామి మంచినీళ్ళు తాగినట్టు ఎంత తొందరగా మాట్లాడాడో అంత తొందరగా సైకిలేసుకు వెళ్ళాడు అప్పలస్వామి.

అప్పలస్వామి అలా వెళ్ళగానే నాలుగు గ్లాసుల నాటుసారా పట్టుకు రమ్మని ఏడుకొండల్ని సత్యభామ దగ్గరకు పంపాడు వెంకటస్వామి.

ఇద్దరూ వెళ్ళిన తర్వాత కాకి దుస్తు లిప్పేసి కుండలోని నీళ్ళు తీసుకుని ముఖం శుభ్రంగా కడుక్కుని మఫ్టీలో నవమన్మథుడిలా తయారై ఏదైనా సిలక దొరక్కపోతుందా అని లొట్టలేసుకుంటూ కూర్చున్నాడు వెంకటస్వామి.

* * *

మెయిన్‌రోడ్ ప్రక్కనున్న సత్రం చీకటి ముసుగులో నిద్రపోతోంది. సత్రం వీధి అరుగు మీద ఒక మూల, సింపోతలన్ని ప్రక్కన పడుకోబెట్టుకుని చీర ముసుగులో కునుకుతీస్తూ కూర్చుంది కొండమ్మ.

"ఎవరక్కడ!' ఖంగుమంది కుంచయ్య గొంతు.

'నాను బాబూ! కొండమ్మను' బెదురుతూ చెప్పింది.

'ఇక్కడ కెందుకొచ్చావ్?'

'ఎల్లమ్మ జాతర మూద్దామని.'

'జాతరైపోయి అరుగంటలైంది. ఇప్పుడు టైమెంతయిందో తెలుసా?'

'తెలవదు.'

'పన్నెండు. సత్రం అధికారుల అనుమతిలేందే ఇక్కడ పడుకోకూడదు. అదో పెద్ద నేరం.'

'ఆ యినయం నాకు తెలవదు బాబూ! తెల్లారగానే మాయింటికి ఎలిపోదామని—'

'అంతేకాదు, మరో విషయం—ఈ సత్రం వెనుక ఇంట్లో దొంగతనం జరిగింది. ఆ దొంగతనం నువ్వే చేశావని నే నంటున్నాను.'

'అయ్య బాబోయ్! అంతపేసి మాటలనకండి బాబూ! నా నలాటిదాన్ని కాను. నాను దొంగతనం సేయనేదు బాబు. నామాట నమ్మండి.' కొండమ్మ గొంతు బొంగురుపోయింది.

'ఏమో నేను నమ్మను. నీమాట నిజమైతే మా హెడ్‌బాబుకు చెప్పు. అతను నమ్మితే విన్నాది లేప్తాను. పద స్టేషనుకు.' చేతిలోని లాటీతో స్తంభంపై ఒక దెబ్బ వేశాడు కానిస్టేబుల్ కుంచయ్య.

'నా నిందాక టేసన్నుండే వచ్చాను బాబూ!" అమాయకంగా అంది కొండమ్మ.

'ఆ స్టేషనుకు కాదు, పోలీస్ స్టేషనుకు' దబాయించాడు కుంచయ్య. కొండమ్మ నోరు తెరవ లేకపోయింది. ఇక లాభం లేదనుకుందేమో సింపోతలన్ని లేపి, వాడి చెయ్యి పుచ్చుకుని కుంచయ్య వెంట నడిచింది, మెల్లగా.

* * *

సత్యభామ ఇంటికి సారాకోసం వెళ్ళిన ఏడుకొండలు ఇంకారాలేదు.

వీధి లైట్లు ఇంకా వెలగలేదు. అవుట్‌పోస్ట్ స్టేషన్ వెనకనున్న అవుట్‌హౌస్ గదిలోని కేకలు, ఆ సాయంత్రం జరిగిన జాతరలో ఎల్లమ్మ గుడి వెనుక కోడి అరుపులను జ్ఞప్తికి తెస్తున్నాయి.

కొండమ్మ కేకలు, ఏడుపు చెవిని పడగానే— 'వయసులో లేకపోయినా మన హెడ్‌బాబు మంచి లేసికుర్రా దంచేత్తున్నాడు' అన్నాడు అప్పలస్వామి నవ్వుతూ.

టేబుల్ మీదున్న లాంతరు కెదురుగా కూర్చున్న కుంచయ్య మాట్లాడలేదు, నవ్వేసి వూరుకున్నాడు. అందరికంటే ముందు కొండమ్మను అనుభవించిన వాడు తనే అన్న సంగతి హెడ్‌బాబుకు తెలిస్తే మక్కెలిరగతంతాడన్న భయం అతన్ని పీడిస్తోంది. కొండమ్మను చూడగానే మనసు తన ఆధీనంలో లేకపోయింది. దానికి తనేం చేయగలడు? సత్రంలోనే ఆమెను అనుభవించి పోలీస్ స్టేషన్‌కు ఈడ్చుకు వచ్చాడు.

ప్రతీక్షణం ఒక యుగంలా ఉంది అప్పలస్వామికి. హెడ్‌బాబు తర్వాత చాన్సు తనది. పెదాలు తడుపుకుంటూ ఆ క్షణంకోసం నిమేషాల లెక్కబెడుతూ కుర్చీలో కూర్చున్నాడు.

అయిదు నిముషాల తర్వాత మొహంపై పట్టిన చెమటను తుడుచుకుంటూ వచ్చాడు, అవుట్ హావుస్‌నుండి వెంకటస్వామి.

'ఏట్రా కుంచయ్యా! భలే సరుకు పట్టు కొచ్చావ్. సత్తెభామ దీని దగ్గరెందుకు పనికొత్తాదిరా. దాని కాలికి పోలదు. కాదంటావేటి?' వెకిలిగా నవ్వాడు వెంకటస్వామి.

కుంచయ్య అవుననలేదు. చిన్నగా నవ్వేసి వూరుకున్నాడు.

'అప్పలసామెక్కడ? అడ్ని తొరగా ఎల్లమ్మనా. అసలే అనుభవంలేని పిల్లనాగుంది. కోడిపెట్టనా బెదిరిపోతోంది. ఆలస్యం చేశాడంటే ఎక్కడికైనా పారిపోగల్దు మరి! ఏడాడు?' అటు ఇటు మొహం తిప్పాడు హెడ్‌బాబు.

'అప్పలస్వామా? మీరిలా ఈ ప్రక్కనుండి వచ్చారో లేదో వాడలా ఆ ప్రక్కనుండి అవుట్ హావుసులోకి దూరిపోయాడు' చెప్పాడు కుంచయ్య.

'దేవాంతక ముండాకొడుకు. ఒక్కాటి వదల్డు కందా!'

"....."

"అవును కుంచయ్యా! ఆ డేడీ, ఏడుకొండలు. సారాకని పోయి సంవత్సరం అయింది. యింకా రాలేదు. ఆలాగెల్లి సూసొత్తావేటి? దార్లో ఎన్నై అగుపడితే రవుడ్ల కొడుతున్నానని సెప్పు. లేకపోతే పులిలా మీద కురుకుతాడు."

బద్దకంగా కుర్చీలో వాలిపోయాడు వెంకటస్వామి.

కీయుగ్గురం లాంటి సైకిల్ని బయటకు తీసి సత్యభామ సారాకొట్టుకి దారి తీశాడు కుంచయ్య.

మరో రెండు నిమిషాలు గడిచాయి. ఏడుకొండలు సారా సీసా పుచ్చుకుని అడ్డదారి పట్టి స్టేషనుకు చేరుకున్నాడు.

"ఏరా ఏడుకొండలూ! ఎక్కడ సచ్చిపోనావ్! మందేసుకుని సరసం మొదలెడ్దా మనుకుంటే సంవత్సరం తర్వాత దిగబడ్డావేటి? ఆ సత్తెభామని మాత్తే వదల బుద్ధి పుట్టనే దేట్రా?" అడిగాడు వెంకటస్వామి.

"లేదు హెడ్డుబాబూ! అది మంచి బేరంలో

> ఒక అబద్ధం చెప్పడంకన్నా నిజం చెప్పడం మేలు. బానిసత్వంకన్న ఎలాంటిదైనా స్వతంత్రం మంచిది. అజ్ఞానిగా ఉండడంకన్న ఎంతో కొంత జ్ఞానం పొందడం అవసరం.
>
> —మెన్‌కవ్

ఉంది. ఎప్పెన్ బాపతు గదా అని చివరవరకు నమ్మం చేసింది" చెప్పాడు ఏడుకొండలు.

"దాని యవ్వారం ఏమీ బాగాలేదు. దాని పని పట్టాలి. కాదంటావేటి?"

ఏడుకొండలు మాట్లాడలేదు.

"అది సరే — ఒక సిలక ఒళ్లో పడింది. అవుట్ హావుస్‌లో ఉంది. అప్పలస్వామి ఆవత్తపడుతున్నాడు. ఆ డొచ్చాక నువ్వెక చాన్సు సూసుకుంటావేటి?!" నవ్వాడు వెంకటస్వామి.

"నా కెందుకు బాబూ! నా కింకా పెళ్ళికాలేదు."

ఏడుకొండలు తల దించుకోగానే గట్టిగా నవ్వాడు వెంకటస్వామి.

"ఏట్రా నువ్వు బాగా జోకు లేస్తావే!— కాదంటావేటి? అందుకే నువ్వనే దేట్రా. పెళ్లయినోళ్లే సరసానికి పనికొత్తారేట్రా. నువ్వు నాకు బాగా నచ్చావు. సారా తాగవ్, పేకాటాడవ్. లంచం పుచ్చుకోవు. సిలకతో సరసం ఆడవ్. బాగుంద్రా, బాగుంది ... అద్సరేగాని అవుటవుస్ ఎనకాల సిలక తమ్ముడు కూకున్నాడు. చాలా సిన్నోడు. అక్క కనబడలేదని బెంబేలు పడిపోతున్నాడు. అడ్నలా యిరానీ హోటేలుకు తీసుకెళ్ళి ఒక కప్పు టీ పోయించి సట్రా" అన్నాడు వెంకటస్వామి.

వెంటనే లేచి ఏడుకొండలు అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ వెనక పదిగజాల దూరానున్న అవుట్ హావుస్ దగ్గరకు వెళ్ళాడో లేదో 'మావా, 'మావా' అంటూ దగ్గర కొచ్చి రెండు చేతులతో అతని నడుమును చుట్టేశాడు కొండమ్మ తమ్ముడు సింహాచలం.

చీకట్లో సింహాచలం గొంతు గుర్తుపట్టి— "ఏరా సింహాచలం! యిక్కడికి నువ్వెప్పుడొచ్చావ్?" ఆయోమయంగా అడిగాడు.

"నాను, అప్పా— సాయంత్రం బండెక్కొచ్చాం. నువ్వొత్తావని సెప్పింది అప్ప. టేసన్‌కాడ నువ్వు రాలేదు. పోలీపోల్లు అప్పని, నన్ను యిక్కడికొట్టు కొచ్చారు" ఏడుపు లంకించుకున్నాడు సింహాచలం.

"అక్కేదీ?"

"అదో ఆ గదిలో పెట్టి ఏడిపిత్తున్నారు" అవుటవుస్ వైపు చూపించాడు ఏడుస్తూ.

ఏడుకొండలు అవాక్కయి పోయాడు.

అతని కాళ్ళ క్రింద భూమి రాకెట్ వేగాన గిర్రున తిరుగుతోంది!

ఆకాశం నిప్పుల వర్షం కురిపిస్తోంది!

సముద్ర కెరటాలలో దావానలం ప్రజ్వరిల్లింది!

న్యాయాన్ని నిలబెట్టాలి! ధర్మాన్ని రక్షించాలి!

చీడపురుగుల్లా తయారైన వాళ్ళు నందర్నీ ప్రాణాలతో వదలకూడదు.

ఏడుకొండలు సింహాచలాన్ని అక్కడే ఉంచి స్టేషన్లోకి వెళ్ళి తుపాకి తీస్తుంటే—

"ఎరే ఏడుకొండలూ, అదెందుకు ముట్టుకుంటున్నావురా — అదేటి, నీకు పిచ్చెక్కలేదుగదా— ఆ తుపాకీ ఎక్కడికిరా? అడిగితే సెప్పవేం—అయ్, నాను హెడ్ కానిస్టేబుల్ ఎంకటసామ్‌ని. ఈ టేసన్ ఇన్‌సార్జిని నాను. నా పర్మిసన్ లేందే ఆ తుపాకి ముట్టకూడదు — కాదంటావేటి?" కేకలేశాడు వెంకటస్వామి.

"నేను నిన్ను చంపుతాను. నిన్నేకాదు, మీ అందర్నీ చంపుతాను. నా స్వార్థం కోసం కాదు. న్యాయాన్ని నిలబెట్టడానికి, ధర్మాన్ని కాపాడ్డానికి. నీలాంటోళ్ళు బ్రతకకూడదు. ఒకరో ఇద్దరో నీలాంటి చీడపురుగు లుండబట్టే జాతికి చెడ్డపేరొస్తుంది. నేను భయపడను. నిన్ను చంపడానికి వెనుకడుగు వేయను. అభం శుభం తెలియని 'ఒక పిల్లను తీసుకు వచ్చి దాని బ్రతుకు నాశనం చేశారు. అది ఎవరో తెలుసా? నా కాబోయే భార్య! ... ఆగు ఎందుకు ముందుకొస్తున్నావ్?— చేతిలోని తుపాకి తీసుకుందామనా? అడుగు ముందుకు వేశావో గుండు నీ గుండెల్లోకి దూసుకుపోతుంది!"

"మావా! అలా గుండిపోయా వేటి. అప్ప ఏడుత్తుంది. కేకలేత్తుంది. పోలీసులు పరిగెత్తేటో పోతున్నారు. లే మావా — అప్ప దగ్గరకి పద.' సింహాచలం ప్రాప్పడి ఉన్న ఏడు కొండలు చెయి పట్టుకు లాగాడు.

శిలలా నిలబడిపోయిన ఏడు కొండల్లో చలనం కనిపించింది. చేతిలో తుపాకి లేదు. అసలు తను స్టేషన్‌లోకే పోలేదు. అవుటవుస్ పక్కనే నిలబడి ఉన్నాడు! అంతా భ్రమ! వాళ్ళు నీతితప్పి ప్రవర్తిస్తే తనుకూడా అధర్మంగా హత్యచేయాలా?! అప్పుడు వాళ్ళకి, తనకీ ఉన్న భేదం ఏమిటి?—

ఏడుకొండలు స్టేషన్ వైపు తిరగలేదు. సింహాచలాన్ని వెంటపెట్టుకుని అవుటవుస్‌లోకి వెళ్ళాడు.

గదంతా అస్తవ్యస్తంగా ఉంది. గదిలో ఒక మూల చమురు దీపం రెపరెపలాడుతోంది. ఆ దీపానికి ప్రక్కనే కొండమ్మ మూలుగుతూ పడి ఉంది.

తునాతునకలైన మల్లె పూలు, పీలికలైపోయిన జాకెట్టు, విరిగిపోయిన గాజులు, నలిగిపోయిన తెల్ల చీర ఆమె శరీరం నుండి ప్రక్కకు తప్పుకున్నాయి. స్పృహ తప్పి పడి ఉన్న కొండమ్మ శరీరాన్ని చీరతో కప్పి రెండు చేతులలోకి తీసుకుని ఏడుకొండలు పెద్దాసుపత్రి వైపు నడుస్తుంటే అవుట్ పోస్ట్ స్టేషన్లో టేబులు వెనక దాక్కున్న వెంకటస్వామి, అప్పలస్వామి, కుంచయ్య బయటకు రాలేదు. అప్పా, అప్పా అని ఏడుస్తూ సింహాచలం ఏడుకొండల వెనకే పరిగెత్తాడు.

ఆ మరుసటి రోజు — "కోరుకొండ గ్రామానికి చెందిన పదిహేడేళ్ళ కొండమ్మ గత రాత్రి అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న అవుటవుస్‌లో స్పృహ తప్పి పడి ఉండగా చూసి, పోలీస్ కానిస్టేబుల్ ఏడుకొండలు పెద్దాసుపత్రిలో చేర్చాడు. ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు" అన్న వార్త స్థానిక పత్రిక లన్నింటిలోను పడింది.

*